




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 20, ఆగస్టు, 2025




## వన మహోత్సవం నిర్దేశిత లక్ష్యాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఇందిరా గిరి జల వికాసం అమలు వేగవంతం చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల గ్రౌండింగ్ పూర్తి చేయాలి
- వనమహోత్సవం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ కార్యాలయాల రూఫ్‌లపై సోలార్ ప్యానెళ్లు, పారిశుద్ధ్యం, ఇందిరా గిరి జల వికాసం, జల్ జీవన్ మిషన్, ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

వివరాలు 2 లో..



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) : వనమహోత్సవం క్రింద ఈ సంవత్సరం వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను నెలాఖరుకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి వనమహోత్సవం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ కార్యాలయాల రూఫ్‌లపై సోలార్ ప్యానెళు ,, పారిశుద్ధ్యం, ఇందిరా గిరి జల వికాసం, జల్ జీవన్ మిషన్, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు, ఎంపిడివో లు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీవో లతో సమీక్షించారు.





## విధులకు హాజరు కానీ సూపెర్డెంట్

- మంత్రి ఆదేశాలు బేఖాతర్
- విధులపై పూర్తిస్థాయి నిర్లక్ష్యత..?
- విధులకు అటెండ్ కాకపోవటానికి కారణాలేంటో..?

వివరాలు 2 లో..

అశ్వారావుపేటటౌన్, సూర్య (మేజర్ న్యూస్) - అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మినిస్ట్రేషన్ లోపం ఖచ్చితంగా కనిపిస్తుంది. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకు నమ్మకం కల్పించడంపై శతవిధాలా ప్రయత్నిస్తుంటే, సూపర్డెంట్ మాత్రం విధులకు డుమ్మా కొట్టడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రధానంగా ఆసుపత్రిలో రోగులు ఎంత మంది వస్తున్నారు,వారికి సరిపడ మందులు ఎంత మొత్తంలో కావాలి,మెరుగైన వైద్యం అందించాలంటే ఇంకా ఏమేమి పరికరాలు ఆసుపత్రికి అవసరమవుతాయి, ఇప్పటికే ఉన్న పరికరాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయా, సిబ్బంది పనితీరు ఏ విధంగా ఉంది. అనే అంశాలు ఎప్పటికప్పుడు నిర్ధారించి ప్రజలకు మెరుగైన వైద్యం, సదుపాయాలు అందించే అత్యున్నత స్థానంలో ఉన్న ఉద్యోగి విధుల పట్ల నిర్లక్ష్యం వహించటం ఆసుపత్రి ఉనికికే ప్రమాదం వాటిల్లక తప్పే పరిస్థితి లేకపోలేదు.

## న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) : బహిరంగ మద్యపానం, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, పుట్టినరోజు వేడుకలు రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీసు యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. చోరీ కేసులను చేదించేందుకు మూడు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేసినట్లు టౌన్ ఏసీపీరమణమూర్తి తెలిపారు.

2వ పేజీలో...

- చోరీ కేసులు ఛేదించేందుకు ప్రతేక పోలీస్ బృందాలు...
- గంజాయి సరఫరా, వినియోగన్ని సమూలంగా నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు
- రెండు నెలల్లో 114 గంజాయి బ్యాచ్ అరెస్టు, పలు కేసుల్లో 11 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం
- టౌన్ ఏసీపీ రమణమూర్తి



## గ్రామాల్లో పారిశుధ్య వ్యవస్థపై దృష్టి సారించాలి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలి
- వర్షాల పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే కనకయ్య

2లో

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) - అల్పపీడన ప్రభావంతో గత నాలుగురోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలశాఖ అధికారులతో ఎమ్మెల్యే కోరం కనకయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్పపీడన ప్రభావంతో గత నాలుగురోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రభుత్వ డాక్టర్స్, ఏఎన్ఎం నర్సులు అందరుకుడా ప్రజలను చైతన్యపరచాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు.

సూర్య www.suryaa.com
బుధవారం 20, ఆగస్టు, 2025

# విధులకు హాజరు కానీ సూపెర్డెంట్

మొదటి పేజీ తరువాయి

ఏమేమి సదుపాయాలు కావాలో ఆసుపత్రి ఇంకా అభివృద్ధి చెయ్యాలో వైద్యులతో మెరుగైన వైద్యసేవలు అందించాలి అనేది ప్రయవేక్షించకుండా ఎక్కడో ఉండి, ఎప్పుడో ఒకసారి పర్యవేక్షిస్తూ ఉంటే రోగులకు వైద్యం అందేనా...?

**అత్యంత అనుభవం ఉంటేనే ఉన్నతస్థాయి**

ఎంతో అనుభవం,నైపుణ్యం ఉన్న వారినే ఉన్నతాధికారులు నియమిస్తారు.అంత నైపుణ్యం కలిగిన వారు రోగులపై శ్రధపెడితే సాధారణ, మధ్య తరగతి ప్రజానీకం ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం కోసం లక్షలు ఖర్చు చేసి అప్పుల పాలు అయ్యే అవకాశం ఉండదు.

**సీజనల్ వ్యాధులు సీజన్లో పర్యవేక్షణ లోపం ఉంటే ఎలా..?**

సాధారణంగా వర్షాకాలంలో సీజన్లో వ్యాధులు ప్రవల్లి అవకాశాలు ఎక్కువగా ఉంటుంది. వైద్యుడు వైద్యం చేస్తాడు పంపిస్తుంటాడు కానీ ఆక్సిజన్ నిలువలు ఎలా ఉన్నాయి? వాటి ప్రామాణికతలు ఏంటి..? రోగుల తాకిడి ఆసుపత్రిక ఎక్కువగా ఉంటే తీసుకునే చర్యలు ఏంటి..? శస్త్ర చికిత్సలు చేయవలసి వస్తే వాటి పరికరాల పనితీరు..? ఇలా అనేకంశాలు సూపర్డెంట్ పరిధిలోకి సూపర్డెంట్ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయి.

**మంత్రి సైతం స్థానికంగా ఉండాలని చెప్పలేదా-టిడిపి ఇన్చార్జ్ కట్రం స్వామి దొర**



ఇటీవల జరిగిన మంత్రి పర్యటనలో ప్రత్యేకంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సూపర్డెంట్ ను పిలిచి ఎట్టి పరిస్థితుల్లో స్థానికంగా అందుబాటులో ఉండాలని, వైద్య సేవలు విస్తృతం చేసి సామాన్య ప్రజానీకానికి తమ సేవలు అందించాల్సిందేనని చెప్పిన మంత్రి మాటలు కూడా పెడచెవిన పడేసి, అందుబాటులో లేక ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఆసుపత్రిలో రోగికి వైద్యం, మౌలిక సదుపాయాలు అనేది ప్రాథమిక హక్కు. మండల వ్యాప్తంగా ఆసుపత్రులలో పేదవాడికి సంపూర్ణ వైద్యం అందితే సంతోషమే. కానీ సీజనల్ వ్యాధులు ప్రాణాంతక వ్యాధులు ఆస్కారం ఉన్న ఈ సమయంలో సూపర్డెంట్ విధులకు హాజరు కాకపోవటం దురదృష్టకరం. వారు రాకపోవడం పట్ల ఏమైనా ఇతర కారణాలు ఉండి ఉంటే వారు తెలియజేసి ఆ స్థానాన్ని భర్తీ చేసి ప్రజలకు సంపూర్ణ వైద్యం అందించాలన్నదే మా ఉద్దేశం. ఉన్నతాధికారి అందుబాటులో లేకపోతే ప్రాణాంతక వ్యాధి వచ్చిన రోగికి ప్రాణం గాల్లో వదిలేసే హక్కు ఎవరికీ లేదు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థపై దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి



గ్రామాలలో లోతట్టు ప్రాంతాలలో, పురాతన కాలపు ఇళ్ళలో నివసించేవారిని గుర్తించాలని దోమల బేడద పెరిగే అవకాశం ఉన్నందున నిల్వనీరు లేకుండా చుడాలని, బ్లీచింగ్, దోమల స్ప్రెయింగ్ జరిపించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. విధ్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మర్రిగూడెం లాంటి విషాదవార్తలు పునరావృతం కాకుండా గిరిజన ప్రాంతాలు కావడం వలన గ్రామాలలో లైన్మెన్లు సక్రమంగా పనిచేయాలని తెలిపారు. మండలంలో ఉన్న ప్రభుత్వ హస్టల్లలో పరిశుభ్రత పాటించాలని పిల్లలకు సక్రమంగా మెనూ అందించాలని, ఆకస్మిక తనిఖిలు ఉంటాయని తప్పు జరిగితే ఉపేక్షించే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. అదేవిధంగా రెవిన్యూ, ఇరిగేషన్, పంచాయితిరాజ్, అగ్రికల్చర్ శాఖాధికారులు చెరువులు, కుంటలు మత్తడి దునుకుతుండడంతో చుట్టు పరిసర ప్రాంతాలకు చిన్నపిల్లులు రాకుండా చుడాలని అంతర్గత, బిటి రోడ్లు గుంతలు పడిన వాటిని గుర్తించి తక్షణమే మరమ్మత్తు పనులు చెపట్టాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఎంపీడీఓ ధన్ సింగ్, ఎంపీఓ చిరంజీవి, డీఎస్పీ చంద్రభాను, అగ్రికల్చర్ ఎవో సతీష్, కొమరారం పీహెచ్సీ డాక్టర్ లోహిత, రొంపేడ్ డాక్టర్ కమిత, వెటర్నరీ డాక్టర్ హర్షిత, రెవిన్యూ ఆర్ఐ కామేశ్వరరావు, బాలాజి, విధ్యుత్ ఏఈ హర్షిణి, సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, మూతి క్రిష్ణ, బానోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం నిర్దేశిత లక్ష్యాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాకు ఈ సంవత్సరం వనమహోత్సవం క్రింద 35.32 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా ఉండగా, ఇప్పటి వరకు 25.71 లక్షల మొక్కలు నాటామన్నారు. శాఖల వారిగా నిర్దేశించిన లక్ష్యాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో మొక్కల పచ్చదనంతో స్పష్టమైన మార్పు రావాలన్నారు. నగరం, పట్టణాల్లో మీడియన్స్ పచ్చదనం తో తీర్చిదిద్దాలన్నారు. గ్రామాల ప్రారంభం వద్ద గ్రామం పేరు, వనమహోత్సవం-2025 బోర్డులు ప్రదర్శించి, గ్రామాల్లో ప్రవేశం వద్ద పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉండేలా చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 75 డెంగ్యూ కేసులు నమోదు కాగా, 52 కేసులు కోలుకున్నాయని, 23 కేసులు యాక్టివ్ గా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పాజిటివ్ కేసులు వచ్చిన ఇళ్ళు, పరిసర 60 ఇండ్లలో ఫీవర్ సర్వే, యాంటీ లార్వా చర్యలు చేపట్టాలన్నారు. లక్షణాలున్న వారికి వెంటనే పరీక్షలు చేయాలన్నారు. ఎంపీవో లు క్షేత్ర పర్యటనలు చేసి, పారిశుద్ధ్య చర్యలను పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. జిల్లాలో 16 వేల 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, ఇప్పటి వరకు 12 వేల 574 ఇండ్ల మార్కింగ్ పూర్తిచేసి, వివిధ దశల్లో ఉన్నాయన్నారు. తెలిపారు. మిగులు ఇండ్ల మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. పురోగతి లో వెనుకబడ్డ మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయ భవనాలపై సోలార్ ప్యానెల్ ల ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టిందని కలెక్టర్ అన్నారు. సోలార్ ప్యానెల్ ల ఏర్పాటుకు ఇప్పటి వరకు ఇంకనూ ప్రభుత్వ కార్యాలయాల వివరాలు సమర్పించని శాఖల అధికారులు, నిర్దేశిత నమూనా లో వివరాలు రెండు రోజుల్లోగా సమర్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జీరో పవర్ బిల్లుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లో లైన్ ప్రాంతాలు, పునరావాస కేంద్రాల వద్ద పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలకు నీరు నిలిచిన ప్రాంతాల్లో యాంటీ లార్వా పిచికారీ, ఆయిల్ బాల్స్, గంబుషియా చేపలు వదలడం చేయాలన్నారు. త్రాగునీటి వనరుల్లో ట్యా%శీ%కుల శుభ్రం, క్లోరినేషన్ చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఇందిరా గిరి జల వికాస పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ పథకం క్రింద పోడు పట్టా ఉన్న ప్రతి రైతు పొలంలో సోలార్ పంప్ సెట్ల ద్వారా మోటార్ ఏర్పాటు కు చర్యలు చేపట్టనుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 11 వేల 786 మంది లబ్ధిదారులకు చెందిన 27 వేల 447 ఎకరాల్లో ఈ పథక లబ్ది చేకూరుతుందన్నారు. గ్రౌండ్ వాటర్ శాఖ సమన్వయం తో ఎక్కడ నీటి లభ్యతకు ఉందో గుర్తించి, రాబోయే 3 సంవత్సరాల్లో లబ్దిదారులందరికి పథక లబ్ది చేకూరేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అన్ని గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో టాయిలెట్స్, త్రాగునీటి వసతికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. నెల రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. జల్ జీవన్ మిషన్ క్రింద జిల్లాలో గ్యాప్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా స్థాయిలో లాగిన్ యాక్టివేట్ చేయాలి. జిల్లాలో ఎన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్, త్రాగునీటి వసతి లేదో నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. జిల్లాలో ఎన్ని హౌజ్ హెూల్డ్స్ ఉన్నాయి, ఎన్ని వాటర్ కనెక్షన్లు ఉన్నవి నివేదిక ఇవ్వాలని, నీటి వసతి లేనిచోట ఇజిఎస్ ద్వారా నీటి వనరుల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఇ శేఖర్ రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, భద్రాచలం ఐటిడిఎ ఏపీవో డేవిడ్, ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు

మొదటి పేజీ తరువాయి

చోరీ సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు త్వరితగతిన కేసు ఛేదించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు. నగరంలోని పలు ప్రాంతాలలో రికార్డు అయిన సిసి కెమెరాల పుటేజ్ ఆధారంగా అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా, వినియోగన్ని సమూలంగా నియంత్రించేందుకు నగరంతో పాటు శివారులో ప్రాంతాలలో డివిజన్ పోలీసుతో పాటు టాస్క్ ఫోర్స్, సిసిఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని, ఈ ప్రయత్నాలలో భాగంగా ఈ ఏడాది జులై, ఆగస్టు నెలలోనే ఖమ్మం డివిజన్ లో 38 కేసులు నమోదు చేసి 167 మంది గంజాయి బ్యాచ్ లను గుర్తించి, 114 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వారి నుండి 11 లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ ఆ ఇద్దరికీ పని భారం

పగడాల కరుణాకర్ రెడ్డి.



**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్)-** మండలపరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీలో 12 వార్డులు ఉన్నప్పటికీని మల్టీపర్పస్ వర్కర్స్ ఆరుగురు ఉన్నప్పటికిని పంచాయతీ పరిధిలో పారిశు ధ్యం పనుల్లో, వీధుల్లో చెత్తని టాక్టర్ ద్వారా తరలించడం, వీది కుక్కలు మరణించిన, ఈ ఇద్దరు వర్కర్లే ఎక్కువగా పని చేస్తూ కనిపిస్తున్నారని టీజేఎస్ జిల్లా కార్యదర్శి పగడాల కర్ణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.వర్షాకాలంలో తీవ్రగా పారిశుధ్య లోపం ఉన్నటువంటి పరిసర ప్రాంతాలలో పనులకు బ్లీచింగ్ చల్లడానికి పంచాయతీలో పనిచేస్తున్న మిగిలిన వారిని కూడా భాగస్వామ్యం చేయాలని ఈ విషయంపై ఎంపీడీవో, సెక్రటరీ, స్పందించాలని కోరారు.

# మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన టిఆర్ఎస్ నేత రావులపల్లి



**భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్) -** మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ను హైదరాబాదులో కేటీఆర్ ఇంటి వద్ద టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం నేత రావులపల్లి రాంప్రసాద్ మర్యాదపూర్వకంగా కలసి కొద్ది చేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా త్వరలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో పర్యటించాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోరగా వచ్చే నెలలో పర్యటన చేస్తానని తెలిపారని భద్రాచలం నియోజకవర్గం నేత రావులపల్లి తెలిపారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినికి ఆర్థిక చేయూత




**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) -** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ తరుపున చిన్నారి వేముల తన్మయి 5వ తరగతి విద్యార్థినికి విద్య నిమిత్తం రూ 5వేలు చెక్‌ను వాసవి క్లబ్ అధ్యక్షులు తోకల నాగేశ్వరరావు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ చారుగుళ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా విధ్యార్థిని ఉన్నత చదువులు చదవి కుటుంబ అభ్యున్నతికి కృషి చేయాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారి గుడుమాసు సత్యనారాయణ, సంకా కృష్ణార్జునరావు విద్యార్థిని తల్లి వేముల లక్ష్మి, తాత కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన వాయిదా

### ఇరిగేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు



**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్) -** ఈనెల 21వ తేదీన జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమం రుద్దయినట్లు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ తేదీన ఉపరాష్ట్రపతి నామినేషన్ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతుండడం వల్ల ఈ ప్రోగ్రాంని రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమ తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

# వంట గ్యాస్ డోర్ డెలివరీ టెండర్ల ఆహ్వానం

### జి.యం వి.కృష్ణయ్య



ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు ఏరియాలో నివసిస్తున్న సింగరేణి ఉద్యోగస్తుల గృహాలకు వంట గ్యాస్ (ఎల్పిజి) సిలిండర్లు సరఫరా చేయడానికి సింగరేణి సంస్థ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జి.యం వి.కృష్ణయ్య తెలిపారు. ఈ టెండరు కాల పరిమితి రెండు సంవత్సరాలని మరియు యూనిట్ రేట్ ప్రతిపాదికన కొనసాగుతుందని తెలిపారు. ఈ టెండర్ లో పాల్గొనడానికి ఆసక్తి గలవారు తెలంగాణ స్టేట్ ఈ ప్రొక్యూర్మెంట్ పోర్టల్ వెబ్ సైట్ టెండర్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 207 ఉదయం 10.00 గంటల నుండి సెప్టెంబర్ 10 సాయంత్రం 5:00 వరకు చేసుకోగలరనీ తెలిపారు. ఇతర వివరాలకు ఇల్లందు ఏరియా జి.యం కార్యాలయం లోని పర్చేజ్ విభాగం నందు సంప్రదించాలని జి యం తెలియజేశారు.

# నోటీసులు జారీ చేసిన ఆర్అండ్‌బి శాఖ



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని మొండికుంట గ్రామంలో మంగళవారం ఆర్ అండ్ బీ శాఖఅధికారులు మొండికుంట ప్రధాన రహదారికి ఇరుపక్కల ఉన్నటువంటి వివిధ రకాల వ్యాపారస్తుల యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఆదేశాల మేరకు చర్యలు చేపట్టారు. డ్రైనేజీ కన్నా ముందుగా దుకాణాలు, కాంప్లెక్సులు లేదా ఇతర నిర్మాణాలు చేపట్టిన వారు నోటీసు జాయిచేసిన తేదీ నుండి వారంలోపు ఖాళీ చేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ అండ్ బీ శాఖ అధికారులు చేశారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు

### గణేష్ ఉత్సవ నిర్వాహకుల సమావేశంలో డీఎస్పీ చంద్రభాను



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** జిల్లా ఎస్పీ రోహిత్ ఆదేశానుసారం ఇల్లందు డీఎస్పీ చంద్రభాను ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ చంద్రభాను, ఎస్సైలు సూర్య, హసీనాలు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను పెట్టే మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా అన్నిరకాల అనుమతులు తీసుకోవాలని తెలియజేశారు. మండపాల వద్ద డీజేలు పెట్టవద్దని సూచించారు. రాత్రివేళల్లో గుంపులుగా ఉండి ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. విద్యుత్ వైర్ల కింద మండపాలు, విగ్రహాలు పెట్టకూడదని విద్యుత్, అగ్నిమాపక శాఖల అనుమతులు నిర్వాహకులు తప్పక తీసుకోవాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు ఉంటాయని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# జంగాలపల్లిలో కన్వర్జెన్సీ గ్రామసభ





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని నిబర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల జంగాలపల్లి గ్రామం లో అటవీశాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంయుక్తంగా కన్వర్జెన్సీ గ్రామసభ ను టేకులపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి .మల్లేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోమాట్లాడారు. హరితవనాలు ఏర్పాటు చేయడంలో భాగంగా వన సంరక్షణ సమితి సంఘాలను, ఏర్పాటు చేయడం, మండలంలో 20 ప్లాంటేషన్ లలో ,వెదురు, టేకు మొక్కలతో కలిపి, మొత్తం 44 000 మొక్కలను నాటించి, వి ఎస్ ఎస్ సంఘాలకు ఆర్థికంగా బలో పేతం చేయాడం లక్ష్యమని గ్రామస్తులకు వివరించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ . ఎండి. ముక్తార్ హుస్సేన్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటి ,వాటిని సంరక్షణ చేయాలని, ఐదు సంవత్సరాల తర్వాత వచ్చిన ఆదాయం, వి ఎస్ ఎస్ సంఘానికి, ప్రతిఫలాలు అందుతాయన్నారు. గ్రామస్తులు ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్, కెవైసి,ఎన్ పిసిఐ చేయించుకోవాలని సూచించారు. అనంతరం బోడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ పథకం లో,గుజ్జుల అనంతలక్ష్మి మహిళా రైతు పెంచుతున్న నిమ్మ తోటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అధికారికలంగి శ్రీనివాస్,ఈసీ .తిరుపతయ్య, కార్యదర్శు లు రమాదేవి, సన్యాసి, సతీష్, అటవిశాఖ సిబ్బంది హతిరం, రామ్మూర్తి, గాంధీ, గౌరీ, ప్రశాంత్, ఉపాధి హామీ సిబ్బంది భీముడు, ఈశ్వరి, సత్యనారాయణ, నరేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్మికులకు రూ.26వేలు కనీస వేతనం ఇవ్వాలి : టియుసిఐ డిమాండ్




**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) -** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ భద్రాద్రి సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆర్, మధుసూదన్ రెడ్డి, అధ్యక్షతన సమావేశం ఏర్పాటు జరిగింది. మంగళవారం జరిగిన సమావేశమునకు సి యు టి ఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులకు 26 వేలు కనీసం వేతనం చెల్లించాలని జిల్లా కార్యదర్శి షేక్ యాకోబు షావలి ప్రభుత్వం డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని, ప్రభుత్వంపై విరుచుకబడ్డారు. మున్సిపల్, గ్రామపంచాయతీ, కేజీబీవీ, మిడ్డే మీల్స్, మధ్యాహ్నం భోజనం, ఆశ అంగన్వాడి తదితరగాల కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో మోటార్, టాక్సీ తదితర కార్మికులకు పనులు లేకుండా ఉన్నారని వాటిని ఎక్కే వారే లేరని, ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లకు రూ 12 వేలు ఇ న్ా_ న న ్ర ప్రభుత్వం నోరు మెదపడం లేదని అన్నారు. దీనివల్ల ఆటో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరి%శీ% చాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించని యెడల పెద్ద ఎత్తున కార్మికులు రేవంత్ రెడ్డి సర్కార్పై తిరుగుబాటు తప్ప దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్ సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, కోశాధికారి పాయం వెంకన్న, జిల్లా నాయకులు వేల్పుల రమేష్ నాయకులు సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను పాటించాలి

### ఎస్‌హెచ్ఓ యయాతి రాజు



**అశ్వారావుపేట టౌన్,సూర్య (మేజర్ న్యూస్) -** గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్ హెచ్ ఓ యయాతి రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని,గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదేనని, ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలని,గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని, సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని, మండపాల్లో, శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదన్నారు. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలని, అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక, నీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఆశా వర్కర్లకు ప్రతీ నెలా వేతనాలు పెండింగ్ లేకుండా చెల్లించాలి



**కనీస వేతనం రూ 18వేలు ఇవ్వాలి**

**సమస్యలతో కూడిన వినతీ పత్రం అందజేసిన సిఐటియు**

**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్) -** ఆశా వర్కర్లకు ప్రతీ నెలా వేతనాలు పెండింగ్ లేకుండా నెలవారి సక్రమంగా ఇవ్వాలని కనీస వేతనం రూ 18వేలు అమలు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పీహెచ్సీ వైద్యాధికారి రవితేజ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ నాయకులు కొమరం కాంతారావు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలకు తెగించి కరోనా సేవా కార్యక్రమాలు చేసినటువంటి ఆశా వర్కర్లను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని నాడు ప్రతిపక్షంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే ఆశాల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి 18 నెలలు గడుస్తున్నా వారి సమస్యలు పరిష్కరించకుండా నెలల తరబడి పారితోషకాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఎఎన్ఎం, జీఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశ వర్కర్లకు ఏఎన్ఎం, జిఎన్ఎమ్ లలో ప్రమోషన్స్ కల్పించాలని, రిక్రూట్మెంట్లో వెయిటేజీ మార్కులు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం, ఆదివారం సెలవు, పండగ సెలవులు, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వట్టం సమ్మక్క, పొలెబొయిన సరిత, పద్మ, వెంకటలక్ష్మి, లలిత, తిరుపతమ్మ, తదితర ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# యురియా సరఫరాలో కేంద్రం విఫలం

**రైతులకు సరిపడా యూరియా అందించకుంటే పోరాటం తప్పదు**

**ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం**




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తే ఇప్పటి వరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయ్యిందని యురియా సరఫరా లో కేంద్రం ప్రభుత్వం విఫలం అయ్యిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్ )జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం విమర్శించారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా ఈ రాష్ట్ర రైతులపై కేంద్ర ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపిస్తున్న ఏమి చేయలేక పోతున్నారన్నారు. మతం, కులం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం తప్ప కేంద్ర మంత్రులు, బీజేపీ రాష్ట్ర ఎంపీలు ఏమి సాధించలేరని, బండి సంజయ్, కిషన్ రెడ్డి కి దమ్ముంటే ముందు యూరియా కోసం ప్రధానిని నిలదీయాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎంపిలు 8 మంది నోరుమూసుకొని ఉన్నారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను తక్షణమే పంపించే విధంగా ఢిల్లీ లో జంతర్ మంతర్ దగ్గర బిజెపి ప్రజా ప్రతినిధులు ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల కోసమే తమ ప్రభుత్వం ఉందని గొప్పలు చెప్పుకునే మోడీ ప్రభుత్వం తాము పరిపాలిస్తున్న రాష్ట్రాలకు ఒక విధానం విపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాలకు ఒక విధానం అవలంబిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు ప్రారంభమై వర్షాలు పడుతున్నందున కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర రైతులపై సవితి తల్లి ప్రేమ చూపించకుండా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా వాటాను తక్షణమే పంపిణీ చేయాలని లేని పక్షంలో రైతులను సమీకరించి పోరాటం చేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, రైతు సంఘం నాయకులు బీవీ సత్యనారాయణ, రాము, జకరయ్య, రామాచారి, శ్రీను, వెంకటేశ్వర్లు, కొంగర అప్పారావు, బానోత్ రంజిత్, సర్వయ్య, అల్లి వెంకటేశ్వర్లు, కృష్ణ, సత్యనారాయణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# పారితోషికం వద్దు.... కనీస వేతనం ఇవ్వాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** ఆశా వర్కర్లకు పారితోషికం వద్దని, కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యురాలు వజ్జ సుశీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ముందు ధర్నా నిర్వహించి ప్రభుత్వ వైద్యాధికారికి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తమతో వెట్టి చాకిరి చేయిస్తున్నదని కనీస వేతనం అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రతి నెల



వేతనం సక్రమంగా చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ 20 రోజులు గడుస్తున్నప్పటికీ వేతనం ఇవ్వలేదని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట దాటి వేసిందన్నారు. ఈనెల 25న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు, 30 న హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జబ్బ ఆదిలక్ష్మి, పూనేమ్ సరోజ, ఊకె విజయలక్ష్మి, లక్ష్మీనరసమ్మ, కల్తీ వసంత ,వినోద, ఈశ్వరి ఈసం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల సిబ్బంది వేతనాలు చెల్లించాలి

**గురుకులాల పట్ల నిర్లక్ష్యం వీడాలి**

**మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా**



**కొత్తగూడెం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల వేతనాలను వెంటనే విడుదల చెయ్యాలని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గల మైనారిటీ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న వందలాది మంది ఔట్ సోర్సింగ్, టీచింగ్ - నాన్ టీచింగ్, నాన్ సాంక్షన్ ఉద్యోగులకు నేటి వరకు ప్రభుత్వం వేతనాలు చెల్లించని కారణంగా ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. చాలీ చాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతభత్యాలు సక్రమంగా చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వం మైనారిటీ గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడి ప్రతీ నెల మొదటి వారంలో క్రమం తప్పక వేతనాలు చెల్లించాలి అని ప్రభుత్వాన్ని కోరారు.

# రామాలయానికి వెండి జంజాన్ని అందజేసిన భక్తులు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని మొండికుంట గ్రామంలోని శ్రీశ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం లో మూలవిరాట్ రామచంద్రమూర్తికి రూ 34 వేలు విలువ గల వెండి జంజాన్ని కొల్లు ఆశా కుటుంబ సభ్యులు,చంద్రశేఖర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ మర్రి మల్లారెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన వాయిదా

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు.**




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 21వ తేదీన జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమం రుద్దయినట్లు పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు తెలిపారు. మంగళవారం పాల్వంచ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రంగారావు మాట్లాడుతూ ఈ నెల 21న చంద్రుగొండ మండలం బెందాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశాల కార్యక్రమం రద్దు అయినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమ తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశం లోసీనియర్ కాంగ్రెస్ నాయకులు బానోత్ రాము నాయక్, బద్ది కిషోర్, భట్టు మురళి, కొమర్రాజు విజయ్,పట్టణ కాంగ్రెస్ నాయకులు సాంబయ్య, లక్ష్మి రెడ్డి,లింగ్యానాయక్, రాములు,కిషోర్, ఇస్లావత్ అనిల్, బాలు, రత్నం,పాల్వంచ మండల కాంగ్రెస్ నాయకులు భువన సుందర్ రెడ్డి, ఆవుల మధు, సుమన్, మంగీలాల్, ఐఎన్ టియూసి పట్టణ అధ్యక్షులు బాలు నాయక్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు పెంకి శ్రీను, ఓబీసీ రూరల్ అధ్యక్షులు కట్టా సోమయ్య,యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సోమిశెట్టి భార్గవ్ సాయి, యూత్ కాంగ్రెస్ రూరల్ వైస్ ప్రెసిడెంట్ బండి నాగరాజు,మహిళా కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ రెడ్డి, మురారి పద్మ, స్వాతి, నందిని, తస్లీమ్ ఫారజానా,మైనారిటీ నాయకులు ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి టి.ఎం.ఎల్ మేళాను ప్రారంభించిన అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మునిగ సుజాత





**కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని ప్రాథమిక పాఠశాలలో కొత్తగూడెం మండల స్థాయి (టీ. ఎల్. ఎమ్) టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాను కొత్తగూడెం తెలంగాణ స్కూల్లో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మునిగ సుజాత మంగళవారం ప్రారంభించారు. మండలంలో ప్రాథమిక పాఠశాలలు అన్ని ఈ మేళాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ ప్రభుదయాల్ మాట్లాడుతూ ఈ మేళాలో ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వయంగా తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శిస్తారన్నారని తెలిపారు. ఇది విద్యార్థులకు చదువుకోవడం సులభ తరం చేస్తు, మరింత ఆసక్తికరంగా మారుస్తుందని తెలిపారు. అనంతరం మునిగ సుజాత మాట్లాడుతూ టిఎల్ఎం అంశాలను ఉపయోగించడం ద్వారా లేదా ప్రదర్శించడం ద్వారా పిల్లలను సృజనాత్మకంగా ఆలోచించేలా చేయవచ్చని తెలిపారు. టి.ఎల్.ఎమ్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ అంటే చదువుకోడానికి నేర్చుకోవడానికి ఉపయోగపడే వస్తువులు బొమ్మలు ఇతర సామాగ్రి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభు దయాల్ అన్ని ప్రాథమిక పాఠశాలలు పరిశీలన చేసి కొత్తగూడెం కూలిలైన్ ప్రైమరీ స్కూల్ పాఠశాలకు మొదటి బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కూలీలైన్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గణేషు, చందు, హరిబాబు, అర్జున్ కొత్తగూడెం మండలం లోని అన్ని స్కూల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 20 ఆగష్టు 2025

# చంద్రమౌళీశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా - జయశ్రీ





**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**
స్థానిక శ్రీ బాల త్రిపుర సుందరీ సహిత చంద్రమౌళేశ్వర స్వామి వారి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆలయ ఈఓ రామకోటేశ్వరావు ఆధ్వర్యంలో చైర్మన్ గా మగినం జయశ్రీ, సభ్యులుగా కాజా జగన్నాధ కృష్ణ, దూదిగం ఫకీరయ్యా, భవనం.వెంకటప్పా రెడ్డి, దేవరకొండ లక్ష్మణ్ రావు లను ప్రమాణం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా అర్చకులు ఎన్. గోపాల కృష్ణ శర్మను నియమించారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ జై శ్రీ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తమకు బాధ్యతలు అప్పజెప్పిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాభివృద్ధి కోసం, ఆలయ ఆస్తుల పరిరక్షణ అభివృద్ధి కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తల్లపురెడ్డి నాగిరెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ కంచర్ల వెంకట నరసయ్య, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.బాబురావు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు షేక్.ఇస్మాయిల్, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష,నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు యరమల పూర్ణ చంద్ర రెడ్డి, పంబి. సాంబశివరావు , దేవరకొండ రాజీవ్ గాంధీ, శీలం వెంకటరామిరెడ్డి, బుర్ర నారాయణ, చీదెళ్ళ శ్రీనివాసరావు, కొప్పు పరమేశ్వరరావు, సూరంశెట్టి రాజేష్, సగ్గుర్తి కిషోర్, మగినం నాగేశ్వరరావు, దేవరకొండ రవి, ఏడుకొండలు, మెట్టు కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్ట్లు పంపిణీ



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని గోవిందాపురం(ఎల్) ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు టై, బెల్టులు, షూష్ లను ఎంఈవో దామాల పుల్లయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం గుడిమళ్ల నాగేశ్వరరావు స్వంత ఖర్చుతో 34 మంది విద్యార్థులకు దాదాపు రూ. 10 వేల విలువ చేసే షూష్ ను వితరణగా ఇచ్చారు. అదే పాఠశాలలో పని చేస్తున్న మరో ఉపాధ్యాయురాలు స్వంత ఖర్చుతో టై, బెల్టులను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సాహం అందించే విదంగా చేయూతను ఇవ్వడం అబినందనీయంగా పేర్కొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

### - ఎస్ఐ రమేష్ కుమార్.



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించాలని స్థానిక ఎస్సై, ఎం.రమేష్ కుమార్ అన్నారు. మంగళ వారం ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలు ఏర్పాటుకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలని అన్నారు. ప్రజా రవాణా కి ఎమర్జెన్సీ వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. స్థలం ఏర్పాటు కోసం సంబంధిత శాఖ వారితో అనుమతులు తీసుకోవాలని అన్నారు. నిర్వాహకుల ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేసుకోవాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వులు మేరకు రాత్రి 10: గంటల వరకు మాత్రమే స్పీకర్ ఉపయోగించుకోవాలని అన్నారు. శోభయాత్ర సమయాల్లో డీజే లను ఉపయోగించ రాదని అన్నారు. మద్యం సేవించడం అసభ్యకరమైన నృత్యాలు, పేకాట పూర్తిగా నిషేధించడమైందని అన్నారు. పోలీస్ అధికారులు వచ్చినప్పుడు పాయింట్ పుస్తకం విధిగా సంతకం చేయించుకోవాలని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మవద్దని ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారులను లేదా, 100 నంబర్ ను సంప్రదించాలని అన్నారు.

## యూరియా కోసం రైతన్నలు పడుగాట్లు

### -యూరియా కోసం రోడ్డును పడ్డ రైతన్నలు
### -ఏవో కు తెలంగాణ రైతు సంఘం వినతి...



**-కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మండలంలో చిన్న, సన్న కారు రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని, ప్రభుత్వం చెప్పిందని రైతులు యూరియా బస్తాలు కొనుగోలు సమయంలో రైతుల నుండి అదనపు ఎరువులను ,మందులను కొనుగోలు చేయాలని ఎరువులు, పురుగుమందుల డీల ర్లు ఒత్తిడి తెస్తున్నారని, ఈ పరిస్థితిని అరికట్టి రైతులను కాపాడాలని మండల వ్యవసాయ అధికారి వాణి కి మంగళవారం తెలంగాణ రైతు సంఘం నాయకులు వినతి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు యడవల్లి రమణారెడ్డి ,బిక్కసాని గంగాధర్ మాట్లాడుతూ... మండలంలో రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని, అలాగే రైతులు యూరియా కొనుగోలు చేసే సమయంలో రైతులకు అవసరం లేకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది అని అవసరం లేని ఎరువులను, మందులను రైతులకు అంటగాడుతున్నారని, దీంతో రైతులు యూరియా కోసం ఏమి చేయాలో తెలియక అవసరం లేకున్నా ఎరువుల దుకాణాల్లో ఎరువులు కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిని మండలంలో లేకుండా ఎరువుల దుకాణదారులతో మాట్లాడే చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. రైతులకు అవసరమైన కాంప్లెక్స్ ఎరువులను అందుబాటు లో ఉంచాలని కోరారు. రైతులకు ఇష్టం లేకుండా అనవసరమైన ఎరువులను ,మందులను అంట కట్టవద్దని స్పష్టం చేశారు. మండలంలో అలాంటి పరిస్థితులు ఉన్నాయని ఇప్పటికైనా రైతుల ఇబ్బంది పెట్టె చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, తోటకూరి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## వైరా రోడ్‌లోని 42 వా డివిజన్ డ్రైనేజీలపై స్పెషల్ డ్రైవ్



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో మేయర్ పునకొల్లు నీరజ మరియు స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి ఆధ్వర్యంలో వైరా రోడ్ లోని 42 వా డివిజన్ డ్రైనేజీలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్ శానిటరీ సూపర్వైజర్,శానిటరీ ఇన్స్పెక్టర్,మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు...

## డీజే శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**తల్లాడ పోలీస్ స్టేషన్ ఖమ్మం..**
డిజె శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ అన్నారు. రానున్న గణేశ్ ఉత్సావాలను దృషిలో పట్టుకొని మంగళవారం తల్లాడ మండల ప్రాంతాలలో డిజె శబ్దాలు నిర్వహించే యాజమానులతో తల్లాడా పోలీస్ స్టేషన్ లో సమావేశం అయిన తల్లాడ ఎస్సై వారికీ కౌన్సిలింగ్ నిర్వహించారు. శుభాకార్యలతో పాటు మతపరమైన ఊరేగింపుల్లో మైకులు మినహా శబ్ద కాలుష్య వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని సూచించారు. డీజేల వల్ల పెరిగే శబ్ద కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, అదేవిదంగా కొన్ని సందర్భాల్లో శాంతి భద్రతల సమస్య తల్లెతే అవకాశం ఉంటుందని కాబట్టి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న సింగరేణి ఎంపీవోకు సన్మానం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఆగష్టు19) ఉత్తమ ఎంపీవోగా అవార్డు అందుకున్న కారేపల్లి ఎంపీవో ఇంచార్జీ ఎంపీజీవో మల్లెల రవీంద్ర ప్రసాద్‌ను కారేపల్లి ప్రభుత్వర్ జూనియర్ కళాశాలలో మంగళవారం సన్మానించారు.సింగరేణి మండలంలో సమస్యలపై తక్షణమే స్పందించటం,జీపీ కార్యదర్శులతో సమన్వయంతో పనులు చేయిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సింగరేణి మండల ఎంపీవో,ఇంచార్జీ ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలో ఉత్తమ అవార్డును కలెక్టర్ చేతుల మీదిగా అందున్నారు.ఎంపీవో సేవలను గుర్తు చేసుకుంటూ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి ఆధ్వర్యంలో శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, అధ్యాపకులు శేషుప్రసాద్,సుధారాణి, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంవీ పాలెంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించండి...

**-కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలంలోని ఎం.వెంకటాయపాలెంలోని సర్వే నెంబర్ 396లో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్థలంను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ...సర్వే నంబర్ 396లో ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని,అందులో కొంత భాగంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించారని,కొంత భాగం పాత స్మశాన వాటిక ఉన్నదని,అ స్మశాన వాటిక గల భూమిలో నుంచి ఖమ్మం-కురవి నేషనల్ హైవే రహదారి వెళ్లటం వలన స్మశాన వాటిక రహదారిలోకి వెళ్లిందని,ఆ స్మశాన వాటిక పక్కనే ఉన్న మిగతా స్థలాన్ని స్మశాన వాటికకు కేటాయించాలని డిమాండ్ చేశారు.దళితులకు స్మశాన వాటిక లేకపోవడంతో ఎవరైనా చనిపోతే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి దళిత వాడకు రెండు ఎకరాల భూమిని స్మశాన వాటిక స్థలంకు కేటాయించాలని జీవో ఉన్నప్పటికీ అధికారులు జీవో ను ఫాలో కావడం లేదన్నారు.ఖమ్మం రూరల్ తహశీల్దార్,ఆర్డీవో,జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి దళితులకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలన్నారు.స్మశాన వాటిక స్థలం కేటాయించకపోతే కేవీపీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఏపూరి వరకుమార్,వడ్లమూడి ముత్తయ్య,గుర్రం వెంకన్న,మహేష్,నంద్ర నంగయ్య,వడ్లమూడి వెంకన్న,పాపిట్ల సుధాకర్,గుర్రం కృష్ణ,గుగ్గిళ్ళ భద్రయ్య ,గుర్రం నాగేశ్వరరావు,గుర్రం నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి...

**-కేజీకేఎస్ రాష్ట్ర నాయకులు కొండం కరుణాకర్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) రాష్ట్ర నాయకుడు కొండం కరుణాకర్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని మండలంలోని గోళ్ళపాడు,తెల్దారు పల్లి గ్రామాల్లో కేజీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో కరుణాకర్ మాట్లాడుతూ....పాపన్న గౌడ్ జీవిత చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు.మతోన్మాదాన్ని వ్యతిరేకించి లౌకిక రాజ్యం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి పాపన్న అన్నారు. దేశంలోని ప్రజలందరూ కుల,మత,ప్రాంతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలన్నదే పాపన్న గౌడ్ ఆశయం అన్నారు. అట్టడుగు వర్గాలు రాజ్యాధికారం చేపట్టిన రోజే పాపన్నకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మొక్క శేఖర్,తాళ్లపల్లి ఉపేందర్, బోనేపల్లి సంగయ్య,సత్యం, కొండయ్య,శంకర్,రాములు,యరుకల కృష్ణయ్య, బోడపట్ల నరేష్,శ్రీను,మల్లారపు లక్ష్మణ్,అయితగాని సైదులు, జలగం వెంకట్రావు,వంగూరి భాను,బోడపట్ల మురళి,స్వామి,వెంకన్న,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకటరెడ్డి**

**- తల్లంపాడులోని నరసింహపురంలో పంటల పరిశీలన**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులోని నర్సింహాపురం గ్రామంలో నీట మునిగిన రైతుల పంట పొలాలను సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖమ్మం రూరల్ మండలం వ్యాప్తంగా తుఫానుతో నల్లరేగడి నేలలు పూత పెట్టినట్లుగా తెలిపారు.రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్న, పత్తి , మిరప పంటలకు నష్టం వాటిల్లిందన్నారు . ఎకరానికి 50 వేలు పెట్టుబడి పెట్టి తుఫానుకు నష్టపోయిన రైతులకు పంటల భీమా పథకం లేకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని ఏర్పాటుచేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు . ఈ సంవత్సరం అధిక వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు పంటలు పండించిన చేతికి వచ్చే పరిస్థితి లు కనపడట్లేదని వారు ఆవేదన చేశారు వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాలకు సూచించారు. తుఫానుకు నష్టపోయిన అన్ని పంటలను ప్రభుత్వం సర్వే చేసి పంట నష్టపోయిన రైతులు పరిహారం అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఏలూరు భాస్కరరావు, నాయకులు బానోతు రాంకోటి, పాల్తియా శ్రీను, సిద్ధంశెట్టి ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ కొరత సృష్టించరాదు...

**-డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ వెల్లడి...**



**కూసుమంచి సూర్య మేజర్...**
మండలంలోని రైతు వేదికలో పాత మామిడి తోటలకు జీవం డిజిటల్ వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ప్రాధాన్యం గురించి జరిగిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన కూసుమంచి మండలంలోని ఎరువుల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎవరు కృత్రిమ కొరత సృష్టించరాదని , రైతుల అవసరాల మేరకు యూరియా ఇతర ఎరువులను అందించాలని, చిన్న, సన్న కారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని, నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలని, స్టాక్ రిజిస్టర్ లను రైతు వారి ఎరువుల విక్రయాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని నరసింహుల గూడెం, నేలపట్ల కూసుమంచి గ్రామాలలో ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేలపట్లలోని గ్రామపంచాయతీ సమీపంలో రైతులకు నానో యూరియా పై అవగాహన కల్పించారు, నానో యూరియాను వినియోగించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని సాధారణ యూరియాతో పోలిస్తే నత్రజని వినియోగ సామర్థ్యం నానో యూరియాలో ఎక్కువగా ఉంటుందని, ఈ నానో యూరియాను ఇతర పురుగుమందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవడం వల్ల రైతులకు శ్రమ డబ్బు ఆదా అవుతుందని , రెండవ మరియు మూడో దఫాలు వాడే సాంప్రదాయ యూరియా బదులు నానో యూరియాను వాడాలని రైతులకు సూచించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధి కారిణి రామడుగు వాణి , ఏఈవోలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ

**- రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి ధనసిరి పుల్లయ్య**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి దనసిరి పుల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో పంటల సాగులో తెలుసుకోవలసిన జాగ్రత్తలు, నానో యూరియా ను వాడి నేల ఆమ్లజనితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. అనంతరం వియ్యం బంజర్, ఎద్ల బంజర్ గ్రామాల్లోని ఎరువులు షాపులను తనిఖీ చేశారు. ఫైన్స్ యాప్ లో ఎరువుల నిల్వలను నమోదు చేశారు. రికార్డును పరిశీలించి గూడౌలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సత్తుపల్లి వి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పై పాటుగా నానో ఏరియా వాడిన రైతుల అనుభవాలు రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు వివరించారు. స్థానిక వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చలో ప్రజా భవన్ జయప్రదం చేయండి

**– పి ఎస్ సి డబ్ల్యు యు (PSCWU).**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు పెంచాలని, కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 22న తలపెట్టిన చలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ కార్మికులకు పిలుపునిచ్చారు.సింగరేణి క్వార్టర్ సింగరేణి పిఓ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులతో జరిగిన గ్రూప్ మీటింగ్ జనరల్ బాడీలో శరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచితే రాష్ట్ర ప్రభుత్వం ఖజానా అవసరం లేదని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్




చేశారు. అదేవిధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు చాలా చోట్ల పిఎఫ్ లు అందించడం లేదని వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని వారు అన్నారు.
సింగరేణి కాంటాక్ట్ కార్మిక సం ఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న జరుగు కార్యక్రమానికి కార్మికు లందరూ దరఖాస్తులతో ప్రజా భవన్ తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి రమేష్, ఎం రవి, జీ రమేష్, ఎం నాగరాజు, ఎస్ జయరాజు, శ్రీ లక్ష్మీ, రాణి,జయమ్మ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఉద్యాన శాఖ అధికారులు....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
నర్సరీ చట్టానికి లోబడి నాణ్యమైన మొక్కలను రైతు లకు అందజేయాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎం. మధుసూదన్ నర్సరీ నిర్వాహకులను హెచ్చరి ంచారు. మంగళవారం కూసుమంచి మండల పరిధిలోని కేశవపురం, గోపాలరావుపేట లోని నర్సరీలను తనిఖీ చేసి తగు సూచనలు, ఆదేశా లను జారీ చేశారు. అందరు నర్సరీ చట్టం కి లోబడి నాణ్యమైన మొక ్కలను రైతులకు పెంచి అందచేయాలనీ సూచించారు. అలాగే నర్సరీ చట్టాన్ని ఉల్లంగించిన వారి పై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీ లో పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి అపర్ణ పాల్గొన్నారు

# కల్లూరులో అంగరంగ వైభవంగా ఫోటోగ్రఫీ డే దినోత్సవం

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ 19 :**
పట్టణంలోని ప్రముఖ సాగర్ స్టూడియో నందు మంగళవారం ప్రపంచ ఫోటో గ్రఫీ డే దినోత్సవ వేడుకలను మండల ఫోటోగ్రఫీ మిత్రులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అందులో భాగంగా 186 వ ప్రపంచ ఫోటో గ్రఫీ డే సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే ఖమ్మం జిల్లా ఫోటోగ్రఫీ యూనియన్ గౌరవ సలహాదారు మండల సీనియర్ ఫోటో గ్రాఫర్ తిరుమలరావు, మండల ఫోటోగ్రాఫర్స్ అందరూ కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఫోటో గ్రాఫర్ల మండల సీనియర్ ఫోటో గ్రాఫర్లు మాట్లాడుతూ ఛాయాచిత్రం అనేది ఒక కళ అని,మధురమైన జ్ఞాపకాలను ఎల్లప్పుడూ చూపించేది ఫోటోగ్రఫీ మాత్రమేనని వారు కొనియాడారు కాల గర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటోగ్రఫీ అని అటువంటి ఫోటోగ్రఫీ వృత్తిలోఉన్నమనకి జీవనోపాధికష్టంగా ఉందని,తెలంగాణ రాష్ట్ర సర్కారు ఫోటోగ్రాఫర్లకు చేయూత ను అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్ల



అధ్యక్షులు మోదుగు రాంబాబు, ఉపాధ్యక్షులు జె శ్రీను , సెక్రటరీ రావుల వెంకటేశ్వరరావు, కోశాధికారి బి.వెంకట్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు అబ్దుల్ హబీబ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి బి వి, కుటుంబ భరోసా ఇంచార్జ్ రావూరు రవి, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, మీడియా ఇంచార్జ్ అనిల్ కుమార్, మాజీ కోశాధికారి డేవిడ్,మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**-మండల వైద్యాధికారికి వినతి**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని ఆశ వర్కర్ల పెండింగ్ వేతనాలు ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని మండలంలోని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట తమ సమస్యలు నెరవేర్చాలని కోరుతూ ధర్నా చేపట్టారు. ఆశాల ధర్నాకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా మండల సిఐటియు కార్యదర్శి బోయినపల్లి వీరబాబు మాట్లాడుతూ రెండు నెలలుగా ఆశ వర్కర్లకు వేతనాలు రాక ఆర్థికంగా కృంగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18,000 ల వేతనాన్ని నిర్ణయించాలన్నారు. ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అర్హులైన వారందరినీ రెండో ఏఎన్ఎం లోగా నియమించాలని పని భారం తగ్గించాలంటూ డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆశా వ్యవస్థను నిర్వీర్యం చేసే వైఖరిని మార్చుకోవాలని అన్నారు. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఆగస్టు 25న జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపడతామని, సెప్టెంబర్ ఒకటి చలో హైదరాబాద్ కార్యక్రమంతో పోరాటాన్ని ఉధృతం చేస్తామని అవసరమైతే సమ్మెకు సిద్ధమని స్పష్టం చేశారు. అనంతరం ఆశ వర్కర్లు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రెండో వైద్యాధికారి డా. ఎస్ ప్రియాంక కు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సరోజినీ, యశోద, లీలా కుమారి, మండలంలోని ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# వైరా ముస్లిం సోదరులకు "ఈద్గా" స్థలం కేటాయించిన

**-ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**వైరా మేజర్ సూర్య న్యూస్:**
వైరా మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం సోదరులు రంజాన్, బక్రీద్, పండుగ సమయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుచున్నారు వారు ఎన్నోఏళ్ళనుంచి సరైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు ముస్లిం సోదరులు అందరు కలిసి శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో మంగళవారం చెరువు బజార్ లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి పరిశీలించిన స్థలంలో ఏ అయితే ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉంటున్నాయో వాటన్నిటిని ఈ ప్రభుత్వ స్థలంలో నిర్మించి ఒక ఎకరం భూమిలో ముస్లిం సోదరులకు ఈద్గా కు కేటాయించడం జరిగింది మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ చింతా వేణు సమక్షంలో స్థల పరిశీలించి ఈద్గాకు ఒక ఎకరం భూమి కేటాయించినారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, లకు కృతజ్ఞతలు తెలియజేశారు.



కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, దాసరి దానియేలు, వేముల కృష్ణ ప్రసాద్, పమ్మి అశోక్, ఆది ఆనందరావు, షేక్ సొందు సాహెబ్, షేక్ రసూల్,షేక్ మీరా(కొండ)షేక్ రహిమాన్,షేక్.గౌస్,సయ్యద్ అతావుల్లా, షేక్ బాబు జానీ, షేక్ కౌసర్, షేక్ మీరా,రంజాన్, మరియు ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీలో 15 కుటుంబాల చేరిక

**– ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటమే మా లక్ష్యం**

**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాటమే లక్ష్యంగా పని చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్ణాటక భాను ప్రసాద్ పేర్కొన్నారు.మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో జరిగిన సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన 15 మందిని పార్టీ కండువా కప్పి సిపిఐ పార్టీలోకి అవగాహందించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు. దేవుని చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు లిస్టులతో సంబంధం లేకుండా అధికారులు నిజమేనా అర్హులకు ఇవ్వాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మాలోతు అయోధ్య,సిపిఐ సీనియర్ నాయకులు బాగా నరసింహారావు,కార్యవర్గ సభ్యులు రాయల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కల నెరవేరింది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే

**-మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదల ఇంటి కల నెరవేరిందని కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు అన్నారు. మంగళవారం ఆయన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంలో మండలంలోని పలు గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సొంత ఇంటికల నెరవేరిందని ఆనందంలో భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం మతం వర్గం అనే భేదం లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నత పార్టీ అని, గత 12 సంవత్సరాల నుంచి నిరుపేదలు ఎదురుచూస్తున్న నిరీక్షణ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నెరవేరిందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అహ్మద్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# సింగరేణిలో ఘనంగా పోచమ్మ బోనాలు..

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక సింగరేణి కాలనీలో సోమవారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం పోచమ్మ తల్లి అమ్మవారికి సింగరేణి కాలనీ కుటుంబ సభ్యులు , ఆడపడుచులు , సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మంగళ వాయిద్యాలతో మహిళలు బోనాలతో ఊరేగింపు గా వెళ్లి అమ్మవారికి , పోతురాజు కు నైవేద్యాలు సమర్పించారు. శివసత్తుల పూనకాలు , పోతురాజుల విన్యాసాలు ఈ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టరాగయి దయానంద్ , రాష్ట్ర నాయకులు దయానంద్ , ఏ.ఎం.సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు , నాయకులు దొడ్డ శ్రీనివాసరావు , సింగరేణి అధికారులు ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు , ప్రాజెక్టు మేనేజర్ బెజ్జంకి రాజేశ్వరరావు , సింగరేణి యూనియన్ ప్రతినిధులు విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం , బోనాల పండుగ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని







విజయవంతం చేయుటకు సహకరించిన కాలనీ కుటుంబ సభ్యులు , ఆడపడుచులందరికీ , ప్రజా ప్రతినిధులకు , సింగరేణి అధికారులకు , యూనియన్ ప్రతినిధులకు , ఇతర ముఖ్య నాయకులకు పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## 108 వాహనంలో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి

**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–**



108 వాహనంలో మహిళ ప్రసవించి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఆళ్లపల్లి మండల పరిధిలోని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన గ్రామం అడవి రామవరం గ్రామానికి చెందిన సోడి రేన నిండు గర్భిణీకి నొప్పులు తీవ్రతరం కావడంతో భర్త సోడి మనోజ్ 108కి సమాచారం అందించారు. వెంటనే హుటాహుటిన 108 బోడాయికుంట గ్రామం దగ్గరికి వెళ్లి గర్భిణీ స్త్రీని ఆసుపత్రి తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యలోని రాఘవపురం గ్రామం వద్దనే నొప్పులు ఎక్కువ కావడంతో వాహనాన్ని ఆపి ఈఎంటి భాగ్యమ్మ ఈ ఆర్ సి పి డాక్టర్ శ్రీకాంత్ సహజ కాన్పు కు ఇచ్చిన సూచనలతో మూడో కాన్పు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో తదుపరి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సకాలంలో 108 సిబ్బంది భాగ్యమ్మ, పరమ శ్రీ హర్ష సహజ కాన్పుకు సహకరించినందుకు రేన భర్త మనోజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**మధిర, సూర్య మేజర్ న్యూస్**
మధిర ఆదరణ సేవ ఫౌండేషన్ నందు వేము ప్రకాష్ మరియమ్మ ల మనవడు అంజిబాబు స్నేహ జ్యోతి ల కుమారుడు భార్గవి తమ్ముడు అకిరా నందన్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదానం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు అకిరా నందన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుచు, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో వేము భార్గవి, జొన్నలగడ్డ సందీప్, పెరుమాళ్ళపల్లి, పవన్ అభి , రామాల హనుమంతరావు, వెంకట్రావు, సామినేని మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ కార్యాలయాన్ని సందర్శించిన కొత్తగూడెం ఏడిఏ నరసింహారావు

**-రైతులకు నానో యూరియా,డిఏపి లపై అవగాహన**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**





జూలూరుపాడు మండల సహకార పరపతి సంఘం లిమిటెడ్ కార్యాలయాన్ని కొత్తగూడెం ఏడిఏ యు నరసింహారావు సందర్శించారు. కార్యాలయ ఎరువుల దుకాణంలో నిలువలను, వాటికీ సంబందించిన రికార్డులను మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఎరువుల కొరకు కార్యాలయానికి వచ్చిన రైతులతో మాట్లాడారు. సొసైటీ కార్యాలయంలో మండల రైతులకు యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేసారు. మండల రైతులు తమ వ్యవసాయ ఖర్చులను తగ్గించుకొనేందుకు నానో యూరియా,డిఏపి లను వాడాలని సూచించారు. నానో యూరియా వాడడం వల్ల రైతుల పంటలకు మెరుగైన ఫలితాలు పొందవచ్చని, తద్వారా పర్యావరణాన్ని రక్షించుకోవడమే కాకుండా అధిక దిగుబడి పొందవచ్చని సూచించారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నానో యూరియా, డిఏపి వాడడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సెక్రటరీ రమణా రెడ్డి, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## విజయవంతమైన మెడికల్ క్యాంప్

**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–**



పట్టణపరిధిలోని ఉన్న జీవన్ శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ లో మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా ముగిసింది. ప్రతి ఏటా నిర్వహించే ఈ మెడికల్ క్యాంపును మండల వ్యాప్తంగా ప్రజలు వినియోగించుకుంటున్నారు.మంగళవారం నిర్వహించిన క్యాంప్ లో కాలేయ పరీక్షలు, షుగర్ పరీక్షలు, ఎముకల దృఢత్వం నిర్ధారించే పరీక్షలు, కిడ్నీ సంబంధిత వైద్యులు, తదితర పరీక్షలు నిర్వహించారు. రక్త దాన శిబిరాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట,దమ్మపేట మండలాల ప్రజలు 175 మంది వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పూర్ణ చంద్ మాట్లాడుతూ తమ ఆసుపత్రిని ఎంతగానో ఆదరిస్తున్న మండల ప్రజలకు తమకు సహాయ సహకారాలు అందిస్తున్న సహాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేశారు.అదే విధంగా తాము చేసే వైద్యం పట్ల నమ్మకంతో, తమను ఆదరిస్తున్న ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పూర్ణ చంద్ ను వివిధ అవయువాల సంబంధిత వైద్యులు సన్మానించారు.

## గంధం టవర్స్ వద్ద డ్రైనేజ్ నిర్మించండి

**-సిపిఎం బ్రాహ్మణపల్లి శాఖ డిమాండ్**

**వైరా సూర్య మేజర్ న్యూస్:–**



సిపిఎం వైరా టౌన్ బ్రాహ్మణ పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో గంధం టవర్ వద్ద సెప్టిక్ ట్యాంక్ నుంచి ప్రధాన రహదారిపై కంపు కొడుతున్న మురుగునీరు తొలగించి వెంటనే సైడ్ కాలువలు నిర్మించి ప్రాంత ప్రజలను కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో నాయకత్వం పర్యటించి అధికారులు ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు,కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ సుంకర సుధాకర్ పట్టణ నాయకులు కొంగర సుధాకర్ బ్రాహ్మణపల్లి శాఖ కార్యదర్శి పగిడిపల్లి సాంబశివరావు, శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఉత్తమ ఎంపీడీఓ ఎన్నికైన .ఎం.యర్రయ్య

### -శాలువా కప్పి సన్మానం చేసిన జర్నలిస్టులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక ఎంపిడిఓ.యం. యర్రయ్య జిల్లా ఉత్తమ ఎంపీడీఓ అధికారిగా అందుకున్న సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయం లో ఘనంగా శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నాయకుడు పెంటమళ్ళ కోటయ్య మాట్లాడారు... మండలం ను అన్ని రంగాలలో ఆదర్శంగా పాలన సాగించేలా చెర్యలు తీసుకొవటం చాలా సంతోషం గా ఉందని అన్నారు.ఇలాంటి అవార్డు లు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సాక్షి రిపోర్టర్ పెంటమళ్ళ కోటయ్య,సూర్య దినపత్రిక రిపోర్టర్ వడ్లముడి.వెంకటేశ్వర్లు, ప్రజాపక్షం దినపత్రిక రిపోర్టర్.మల్లెబోయిన. ఉపేందర్ పాల్గొన్నారు.

# యెహోవా ఇల్లు కట్టించని ఎడల కట్టువాని ప్రయాసం వ్యర్థమే

### -దైవ సేవకులు పాస్టర్.వి.డేవిడ్ రాజు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

యెహోవా ఇల్లు కట్టించువాడు కాపాడువాడు నడిపించువాడు అని స్థానిక సంఘ కాపరి.వడ్లముడి.డేవిడ్ రాజ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో గట్టిగుండ్ల విజయ్ - శిరీష నూతనంగా నిర్మిస్తున్న గృహంలో దర్వాజా నిలబెట్టే సందర్భంగా సంఘ సభ్యుల మధ్య ప్రత్యేక ప్రార్థన చేసి దర్వాజా నిలబెట్టించిన పాస్టర్ డేవిడ్ రాజ్.ఈ సందర్భంగా దైవ సేవకులు మాట్లాడుతూ... యెహోవా ఇల్లు కట్టించని యెడల కట్టువాని ప్రవేశం వ్యర్థమన్నారు.యెహోవా ని కాపరిగా పెట్టుకుని జీవిత ప్రయాణాన్ని కొనసాగిస్తే సమస్తమును సమకూర్చి నడిపిస్తాడని అన్నారు.యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదని కుటుంబం ప్రార్థన సావాసంలో కొనసాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరలోకపు గవిని ప్రార్థన మందిరం సంఘ పెద్ద కాలపంగు బాబురావు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్ల ధర్నా

### -ఆశ వర్కర్ల పెండింగ్ వేతనం వెంటనే చెల్లించాలి

### -సిపిఎం మండల కార్యదర్శి.కె.వి.రామిరెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిరంతరం పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు పెండింగులో ఉన్న వేతనాన్ని వెంటనే అందించాలని సిపిఎం మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు గారపాటి జ్యోతి అధ్యక్షతన జరిగిన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కె.వి. రామిరెడ్డి మాట్లాడుతూ...అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు పెండింగ్ వేతనంతో పాటు కనీస వేతనం 18000 అమలు చేయాలని డిమాండ్ చేశాడు.టి ఏ డి ఏ లు ఇవ్వాలని,ప్రతి ఆదివారం తో పాటు ముఖ్యమైన పండగలకు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫార్మ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనిఫామ్స్ ఇవ్వటంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించాయని విమర్శించారు.పని ప్రదేశంలో ఆశా కార్యకర్తలకు రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల





యూనియన్ మండల అధ్యక్షురాలు గారపాటి జ్యోతి,కార్యదర్శి భూక్య విజయ,సెక్టార్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాలాన్ని సద్వినియోగం చేసుకోండి

### సిడబ్ల్యుసి చైర్ పర్సన్ భారతరాణి

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

అంతర్జాలాన్ని వినియోగించడం తప్పనిసరి అయిన నేటి పరిస్థితులలో బాలలంతా సురక్షితంగా వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవడం మంచిదని బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ గుంటుపల్లి భారత రాణి పిలుపునిచ్చారు స్కోప్ ఆర్డి చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ పోలీస్ సైబర్ సెల్ ఆధ్వర్యంలో స్థానిక సక్సెస్ వోకేషనల్ జూనియర్ కళాశాల నందు బాలలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ, బాల బాలికలు అంతర్జాలాన్ని మొబైల్ ను సద్వినియోగం చేసుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. అలా కాకుండా కాలక్షేపానికి సామాజిక మాధ్యమాలను చూస్తూ సమయాన్ని వృధా చేసుకుంటే జీవితంలో రాణించలేరని హితవు పలికారు.అంతర్జాలం ఎన్నో గొప్ప గొప్ప విషయాలను మన అరచేతిలో ఉంచుతుందని వాటిని తెలుసుకొని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మాత్రమే మంచి పరిజ్ఞానం లభిస్తుందన్నారు. ఫేస్ బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను విరివిగా వినియోగించడం వలన సమయము వృధా అవ్వడమే కాకుండా రకరకాల మానసిక వ్యాధులకు రుగ్మతలకు లోనై పిల్లల ఇబ్బంది పడడమే కాకుండా తల్లిదండ్రులకు కూడా ఆర్థిక సామాజిక సమస్యలను కొనితెచ్చిన వారవుతారని హెచ్చరించారు.బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాలలపై లైంగిక దాడులు అంతర్జాలంలో బాలలపై జరుగుతున్న రకరకాల వేధింపుల గురించి సోదాహరణంగా వివరించారు. బాలలకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే చైల్డ్ లైన్ 10 అయినట్టు ఫోన్ చేసి తెలపాలని అన్నారు సైబర్ సెల్ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ మొబైల్ ఫోన్ వినియోగిస్తున్నారని దీన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు రకరకాల మెసేజ్లు లింకులు ఈమెయిల్స్ ద్వారా పంపిస్తూ మన బ్యాంక్ అకౌంట్ లను వ్యక్తిగత వివరాలను లూటీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ముఖ్యంగా బాలలు ఆన్లైన్ గేమ్ లకు బానిసలై జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు సైబర్ నేరగాళ్లు మహిళలు



బాలలు లక్ష్యంగా చేసుకొని ఆన్లైన్ ద్వారా దాడులు చేస్తున్నారని తెలిపారు కావున అంతర్జాలాన్ని వినియోగించేటప్పుడు అనవసరమైన లింకులపై క్లిక్ చేయవద్దని లక్కీ డీప్ లాటరీ లాంటి ఆకర్షణలను చూపి బ్యాంకు అకౌంట్ వివరాలను అడుగుతూ నగదు కాజేయడానికి చూస్తారని హెచ్చరించారు ఆన్లైన్ మోసాలకు సంబంధించి డయల్ 100 లేదా 1930 నెంబర్ కు ఫోన్ చేసి తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు అఖిల్ టెక్నాలజీస్ బాధ్యులు అఖిల్ మాట్లాడుతూ ఆన్లైన్లో ఏ విధంగా మనం మోసాలకు గురవుతాము మన ఫోటోలను ఏ విధంగా మార్ఫింగ్ చేస్తారు సోషల్ మీడియాలో ఫోటోలను అప్లోడ్ చేయడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు కలుగుతాయి సురక్షితంగా అంతర్జాలాన్ని వినియోగించడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ సుజాత మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో అంతర్జాలంలో బాలులు ఏ విధంగా వేధింపులకు గురవుతున్నారు వాటిని అరికట్టడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి ఒకవేళ వేధింపులకు గురైతే తక్షణమే ఎవరిని సంప్రదించి మనం రక్షించబడవచ్చు అనే అంశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ బాలలను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు భాస్కర్ , సైబర్ సెల్ కానిస్టేబుల్ ప్రసాద్,యూత్ అంబాసిడర్లు ఐశ్వర్య మరియు వాల్మీకి రామన్ సక్సెస్ ఒకేషనల్ కళాశాల కరస్పాండెంట్ మధు, శ్రీను విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతల సమస్యల పరిష్కారానికి కృషి

### -డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ను కలిసిన పి.ఆర్.టి.యు నాయకులు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికిడైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ లో ఖమ్మం జిల్లా ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల సమస్యలపై మెడికల్ బిల్లులు పెండింగ్లో ఉన్న వివిధ రకాల బిల్లుల సమస్యలపై జాయింట్ డైరెక్టర్ (సర్వీసెస్)పి.మదన్మోహన్ , అడిషనల్ డైరెక్టర్ కే లింగయ్య లను ఖమ్మం జిల్లా పి.ఆర్.టి.యు అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, జిల్లాలి ఉపాధ్యక్షులుశ్రీ లింగం సతీష్ . కలిసి సమస్యల గురించి సవివరంగా వివరించారు.అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ అతి త్వరలో సమస్యలు పరిష్కరింప చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.





# సింగరేణి పీహెచ్‌సీ ఎదుట ఆశాల ధర్నా..

## -కనీస వేతనం ఉద్యోగ భద్రతకే డిమాండ్..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఆగష్టు 19))ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కారేపల్లి పీహెచ్‌సీ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఆరోగ్య కార్యకర్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,పెండిరగ్ పారితోషికాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్ కు అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర,ఆశా వర్కర్స్‌య యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆశ వర్కర్స్ కు వేతనాలు పెంచుతామని ప్రకటనలు చేయటం తప్ప అమలుకు నోచటం లేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన సమ్మెలో పాల్గని ఆశా వర్కర్స్ డిమాండ్లు న్యాయమైనవని, అధికారంలోకి వస్తే సమ్మె కాలంలో డిమాండ్లను పరిష్కరిస్తామని ప్రకటించి రెండేండ్లు అవుతున్న ఆశాల డిమాండ్లు అమలు చేయకపోగా అడగడానికి వెళ్తున్న ఆశాలపై నిర్భంధాలు పెడుతున్నారని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఆశాలపై పని భారం తగ్గించడం,పిఎఫ్,ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించటం, ఉద్యోగ భద్రతపై హామీ ఇవ్వాలని లేకుంటే భవిష్యత్తులో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్‌యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు వాంకుడోత్ కమల, జంగా కళ్యాణి, సరస్వతి, కుమారి,ఈసాల ఈశ్వరి, పద్మ,బుజ్జమ్మ,దేవి, లక్ష్మీ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుస్తులు పంపిణి చేసిన ఫోటోగ్రఫర్స్

## -సింగరేణి మండల కేంద్రంలో ఘనంగా ఫోటోగ్రాఫర్స్ డే..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఆగష్టు 19) సింగరేణి మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నిర్వహించిన ..ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్స వంను సింగరేణిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కారేపల్లి మండల పోటోగ్రాఫర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులను పంపిణి చేశారు.సింగరేణి పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. తోటి ఫోటోగ్రాఫర్ చింత రాధాకృష్ణ ఆనారోగ్యంతో బాధపడుతుండగా అయన వైద్యఖర్చులకు ఆర్ధిక సాయం చేసారు. ఫోటోగ్రాఫిక్ పక్రియను అభివృద్ధికి పాటుపడిని లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు నేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా అసోసియేషన్ మండల అధ్యక్షులు ఇల్లంగి పిచ్చయ్య మాట్లాడుతూ పోటోగ్రాఫర్స్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చినా తామున్నామని భరోసా కల్పించటం జరుగుతుందన్నారు. రాష్ట్ర అసోసియేషన్ అండతో ముందుకు సాగుతున్నట్లుతెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి వై.సైదిరెడ్డి, బీ.ప్రసాద్,లక్ష్మన్, సిలివేరు ఆదినారాయణ, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు...

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## -గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న అదనపు కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**



గ్రంధాలయాల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నిర్వహించిన గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.2025-26 బడ్జెట్ ఖర్చు చేయుటకు ఆమోదం, నూతన ప్రతిపాదనలు, నేలకొండపల్లిలో నూతన భవన నిర్మాణం, ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అదనపు నూతన భవన నిర్మాణం, పోటీ పరీక్షల పుస్తకాల కొనుగోలు వంటి పలు అంశాలపై చర్చించి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి సంబంధించి ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ ఖర్చు చేసేందుకు పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఆమోదం తెలపడం జరిగిందని, నేలకొండపల్లిలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 22 లక్షల 60 వేల రూపాయలు టి.ఎస్.ఈ. డబ్ల్యూ.ఐ.డి.సి. కి చెల్లించుటకు పౌర గ్రంథాలయ సంచాలకులకు ప్రతిపాదనలు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నడిచే గ్రంథాలయాల నందు పోటీ పరీక్షల పుస్తకాలు కొనుగోలు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్యూరిఫైయర్ మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో 2 కోట్ల రూపాయలతో చేపట్టిన జిల్లా కేంద్ర గ్రంథాలయ అదనపు భవన నిర్మాణం పనులకు గత ఆర్థిక సంవత్సరం 50 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని, ప్రస్తుత సంవత్సరం మరో ఒక కోటి 50 లక్షల రూపాయలు ఖర్చులు చెల్లించుటకు పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో గ్రంథాలయ కార్యదర్శి కె. కరుణ, డిడి వయోజన విద్య అనిల్, జిల్లా విద్యాధికారినాగ పద్మజ, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, అదనపు పౌరసంబంధాల అధికారి ఆయూబ్ ఖాన్, అధికారులు, పాల్గొన్నారు.

# ఖమ్మం టౌన్ ఫ్లవర్స్ అసోసియేషన్

## ఘనంగా జరిగిన టౌన్ మహాసభ

## -నూతన కమిటీ ఎన్నిక





**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ప్రెసిడెంట్ షేక్. మోయిన్



సెక్రటరీ షేక్. ఖాజా

ఆగస్టు 19 ఖమ్మం: ఖమ్మం టౌన్ ఫ్లవర్స్ అసోసియేషన్ నగర మహా సభ ఖమ్మం నగరంలో వివిధ ప్రాంతాల్లో ఫ్లవర్స్ అమ్మకం దారులు రెండు వందల మందితో స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం ఏరియాలో గల పి.ఆర్.టి.యు భవన్ నందు ఘనంగా జరిగింది. ఈ మహాసభలో ఖమ్మం టౌన్ ఫ్లవర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు గౌరవ సలహాదారులుగా షేక్.మహిమూద్, షేక్ సర్ధార్, శ్రీను, ప్రెసిడెంట్ గా షేక్. మోహిన్, యం. రామకృష్ణ, సెక్రట రీగా షేక్ .ఖాజా, జాయింట్ సెక్రటరీగా ఆర్. వెంకన్న (పీటర్), కన్వీనర్ గా యం.డి.ముజాహిద్, కో కన్వీనర్ గా సురేందర్, ట్రెజరర్ గా షేక్. షాబాజ్ లుగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ. ఖమ్మం నగరంలో వివిధ ప్రాంతాల్లో ఏవిధమైన ఆర్థిక స్థోమత లేక ఖమ్మం నగరంలో దేవాలయాల వద్ద, వీధుల్లో తిరిగి పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం చిరు వ్యాపారులుగా గుర్తించి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.

నగరంలో ఉన్న పూల వ్యాపారులకు నూతన కమిటీ ఎళ్ళవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డుంగ్రోత్ శేఖర్, షేక్. రంజాన్, పి.కృష్ణ వేణి, షేక్, లాల్ బీ, ఉపేందర్, వై. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి....

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## -ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ పాఠశాలల్లోనీ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు కట్టుదిట్టంగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యాశాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యా శాఖ పరిధిలో వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలల వారీగా పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పర్చాలని అన్నారు. భవిత కేంద్రాల మరమ్మత్తు అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలు తెలుసుకొని, ఫాలో అప్ చేస్తూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులకు సెలవు మంజూరు అంశంలో ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని అన్నారు.టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. ప్రతి వారం తక్కువ ఎఫ్.ఆర్.ఎస్. ఉన్న 5 మండలాల కాంప్లెక్స్ పరిధిలో ఎఫ్.ఆర్.ఎస్. అమలు, పాఠశాల నిర్వహణ పట్ల సమీక్ష నిర్వహించుకోవాలని అన్నారు.యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ లో పాఠశాలకు సంబంధించి వివరాలను అప్ డేట్ చేయాలని, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలు నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగ పద్మజ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి...

-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
-2024-25 వానాకాలం సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ సెప్టెంబర్ 12 లోగా పూర్తి చేయాలి
-సీఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్షించిన అదనపు కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో): నిర్ణీత గడువులోగా పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్, సీఎంఆర్ రైస్ డెలివరీ పై మంగళవారం సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ లతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వానాకాలం 2024-25 పంటకు సంబంధించి సిఎంఆర్ రైస్ డెలివరీ గడువు ప్రభుత్వం నెల రోజులపాటు పొడిగించిందని సెప్టెంబర్ 12 వరకు జిల్లాలో పెండింగ్ ఉన్న 14 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ సీజన్ సంబంధించి లక్షా 98 వేల 69 మెట్రిక్ టన్నులు సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ లక్ష్యానికి గాను ఇప్పటి వరకు లక్షా 69 వేల 549 మెట్రిక్ టన్నులు సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేశారని, పెండింగ్ 28 వేల 520 మెట్రిక్ టన్నులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మార్పులు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అనంతరం రైస్ మిల్లుల వారీగా పెండింగ్ ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి..

-ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి...,-పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి..,సిపిఐ నేతలు డిమాండ్ ..





సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి ఆగష్టు19) సింగరేణి మండల పరిధిలోని రేలగా యలపల్లి, చీమలపాహాడు, బాజు మల్లయ్యగూడెం పాటిమీదగుంపు, గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారుగా 100.. 150 ఎకరాలు పత్తి వరి పంటలకు భారీ వర్షాల కారణంగా పంట దెబ్బ తిని నష్టం వాటిల్లిందని అందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్ రైతు సంఘం ఏ ఐ కె ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల శ్రీనివాసరావు రైతు సంఘం ఏఐకేఎస్ మండల ఉపాధ్యక్షుడు భాగం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రేలకాయలపల్లి చీమలపాహాడు బాజు మల్లయిగూడెం పాటిమీదగుంపు నష్టపోయిన పంటలను పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ.. కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ఇప్పటికే పెట్టుబడుల రూపంలో రైతులు లక్షలాది రూపాయలు వెచ్చించారని ఈ అకాల నష్టంతో రైతు కోలుకోలేని దెబ్బ తగిలిందన్నారు. ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని పంట నష్ట పోయినప్రతి ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదన్నారు. తక్షణమే ప్రభుత్వ మండల జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు మరియు ప్రత్యేక స్పెషల్ అధికారులు నష్టపోయిన పంట పొలాలను సందర్శించి నష్టపరిహారం అంచనా వేయాలని వారు కోరారు.

# ఎంపీ రఘురాం రెడ్డి, ఇతర సభ్యుల నిరసనలతో..

- తెలంగాణకు యూరియా కేటాయింపులపై కేంద్రంలో కదలిక
- వెంటనే 62 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందజేస్తామని ప్రకటన
- కేంద్ర ఎరువుల శాఖ మంత్రి నడ్డాను కలిసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఇతర సభ్యులు



ఢిల్లీ: తెలంగాణ రాష్ట్రానికి యూరియా నిల్వల సరఫరాలో అన్యాయం జరుగుతోందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇతర తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణ వద్ద కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రాతో మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమం, గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తులతో కేంద్ర ప్రభుత్వంలో కదలిక వచ్చింది. ఈ క్రమంలో తాజాగా.. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఇతర సభ్యులు కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ. నడ్డాను కలిసి.. తెలంగాణలో ఎరువులు అందక రైతులు ఇబ్బంది పడుతున్న తీరును వివరించగా.. స్పందించి 62,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందులో 14 వేల మెట్రిక్ టన్నులు వెంటనే పంపించామని.. ఒకటి రెండ్రో జుల్లో తెలంగాణకు చేరుతాయని, ఆ తర్వాత మిగతా నిల్వలు పంపిస్తామని స్పష్టం చేశారు.

## ఖమ్మం గోపాలపురం 8వ డివిజన్ బిఆర్ఎస్ కార్యకర్త కార్తీక్ మృతికి సంతాపం తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు..





ఖమ్మం (సూర్య బ్యూరో): గోపాలపురం 8వ డివిజన్ కాల్వకట్ట నందు ఇటీవల జరిగిన గొడవలో కార్తీక్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు.రాకేష్ అనే వ్యక్తి చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకుని బిఆర్ఎస్ నాయకులు వారి ఇంటికి చేరుకొని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.గొడవకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని కోరారు.కార్తీక్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,యూత్ అధ్యక్షులు దేవభక్తిని కిషోర్..%వా% సెల్ అధ్యక్షులు సురేష్,బీసీ విభాగం నాయకులు వీరేందర్,మనోజ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య.

-మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.
-దర్యాప్తు చేస్తున్న ఏన్కూర్ పోలీసులు.



ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: ఏన్కూర్ మండల కేంద్రంలోని సునావత్ ప్రేమకుమార్ (35) అనే యువకుడు మంగళవారం ఉదయం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఏన్కూరు మండల కేంద్రంలో హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ నడుపుతున్న సునావాత్. ప్రేమ్ కుమార్. తన ఇంట్లో ఉరివేసుకుని వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జూలూరుపాడులో హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వహిస్తూ, ప్రతిరోజు లాగానే రాత్రికి తన సొంత ఇంటికి ఏన్కూరు చేరుకున్నాడు. మంగళవారం ఉదయం ఇంట్లో ఉరివేసుకున్న ప్రేమ కుమార్. ఆత్మ హత్యకు పాల్పడడానికి గల కారణాలు తెలియ రాలేదు. మృతుడి ప్రేమ్ కుమార్ మృతదేహాన్ని ఏన్కూర్ పోలీసులు పరిశీలించి. పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం తరలించడం జరిగింది. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏన్కూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఢిల్లీ.. జంతర్ మంతర్ లో నిరసనలకు హాజరై మద్దతు తెలిపిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి




ఖమ్మం (సూర్య బ్యూరో): గ్రామీణ బ్యాంకులను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, ప్రైవేటీకరణ ఆపేయాలని.. అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కొనసాగిన నిరసన కార్యక్రమానికి..ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం హాజరై.. మద్దతు ప్రకటించారు. అండగా ఉంటామన్నారు. రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో.. ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో కొనసాగుతున్న 36 గంటల నిరసన దీక్షకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై.. సంఘీభావం ప్రకటించారు. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

బుధవారం 20, ఆగస్టు, 2025

# సరోజిని వృద్ధాశ్రమంలో ఘనంగా చేతన పుట్టినరోజు వేడుకలు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం కూనవరం రోడ్డులో ఉన్న సరోజిని వృద్ధాశ్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ తన కుమార్తె చేతన భూక్యా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, పట్టణ ప్రముఖులు కొప్పుల మురళి, జిందా ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానం చేశారు. చేతన పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా, ప్రభుత్వ ఉపాధ్యాయులు దారావత్ భాస్కర్, ఆశ దంపతుల కుమారుడు జెస్సిక్ కార్తికేయ పుట్టినరోజు వేడుకలను కూడా ఇదే వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు మాన్ సింగ్, చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, వసంత, భాస్కర్, ఆశ తదితరులు పాల్గొన్నారు. తమ పిల్లల పుట్టినరోజులను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ద్వారా వారు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

# రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలు ఈనెల 20, 21,22 మూడు రోజులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, గాజుల రామవరం లోజరిగే మహాసభల నుజయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్ మంగళవారం టేకులపల్లిలో తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, దున్నేవాడికి భూమికోసం, సామాజిక న్యాయం కోసం, జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో, నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు అమరులైనరన్నారు. కార్మిక, కర్షక, యువజన, విద్యార్థి, మహిళా శ్రమజీవుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, వృత్తి సంఘాలను నిర్మాణం చేసి, వారి హక్కుల కోసం, నిరంతరం కమ్యూనిస్టు పార్టీ, పోరాటాలు చేస్తుందన్నారు. ఈ నాలుగవ రాష్ట్ర మహాసభలో జాతీయ, రాష్ట్రానికి సంబంధించిన నాయకులు పాల్గొంటారని తెలిపారు.

## ఎంపీడీఓ తాళ్లూరి రవిని శాలువాతో సత్కరించిన ప్రియాంక





**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఎంపీడీవో తాళ్లూరి రవిని జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుగులోతు ప్రియాంక మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎంపీడీవో ను అడిగి తెలుసుకున్నారు. బెతాలపాడు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో జరగనున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్లే పార్టీ మండల నాయకులు లేళ్ల గోపాలరెడ్డి ని ఆయన నివాసంలో పరామర్శించారు. అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళలు ఆనంగంటి లక్ష్మీ,సిరపురపు మంజుల,గుగులోత్ రాంబాబు పాల్గొన్నారు.

# నూతన వర్క్ షాప్‌లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

**మల్టీ డిపార్ట్మెంట్ సమావేశంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్**





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో మంగళవారం మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి ఎస్.ఓ.టు, జి.ఎం, కోటి రెడ్డి, ఏ.జీ.ఎం (ఈ, ఎం) సూర్యనారాయణరాజు, ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, డీజీఎం (పర్సనల్ ) మోహన్ రావు, డీజీఎం ఐఈడి యోహాన్, నాగభూషణం, ఎఫ్, డి, రమేష్, వర్క్ షాప్ ఇంజనీర్ టి.అనిల్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాష, ఐఎన్టియుసి నాయకులు ఎస్డి.యాకుబుద్దీన్ ,మెంగని.అశోక్ సంఘవిర ఐమన్స్, వెంకట్ స్వామి, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు, డిఎల్ఆర్ కార్మికులు హాజరైయ్యారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ కంపెనీ దిశా నిర్దేశం సూచనలు సలహాలు పాటించే విధంగా చూడాలని, ప్రొడక్షన్ పెంచే విధంగా 8 గం॥ పనిచేసే విధంగా చూడాలన్నారు. సమయపాలన పాటించడం వలన కంపెనీ నష్టపోకుండా లాభాలు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. వర్క్ షాప్ సంబంధించి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఫిట్ కార్యదర్శి సత్తార్ పాష మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన వర్క్ షాప్ లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యంగా క్యాంటీన్, ఆర్ఓ వాటర్ ప్లాంట్ సరిగా పని చేయకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయని, అలాగే స్టేజ్ తయారయిందని దానిమీద రేకులు వేస్తే స్టేజి పని పూర్తవుతుందన్నారు. మెయిన్ గేట్ నుండి లోపటివరకు వాటర్ ఆగడం మూలాన జారిపడే అవకాశాలు ఉన్నందున వర్క్ షాప్ చుట్టూ డ్రైనేజీలు కట్టే విధంగా చూడాలని కోరారు. అలాగే కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ నుండి సత్తుపల్లి సిహెచ్పీకి వెళ్లి పని చేయడానికి ఒక పూల్ వెహికల్ ఏర్పాటు చేయాలని కోరారు. వర్క్ షాప్ లో ఫోర్క్ లిఫ్టర్ ఏర్పాటు చేయాలని, మల్టీ డిపార్ట్మెంట్ సమావేశంలో ఉద్యోగుల తరఫు నుండి కోరారు. మైన్స్, ఓపెన్ కాస్టు, డిపార్ట్మెంట్ల ద్వారా వచ్చే మిషనరీలను, త్వరగా రిపేర్ చేసి పంపించే విధంగా కృషి చేస్తున్నమన్నారు. ముఖ్యంగా మ్యాన్ పవర్, అనారోగ్యంతో 50 సంవత్సరాలు దాటిన వాళ్ళే ఎక్కువ ఉండడంతో హార్ట్ పేషెంట్స్, మోకాళ్ళ నొప్పులు ఎక్కువ ఉండటం వల్ల కొంత ఇబ్బంది పడుతూ కూడా వర్క్ షాప్ ఉద్యోగులు, ముఖ్యంగా పంపులు కానివ్వండి మోటార్స్, గేర్ బాక్సు కానివ్వండి క్రషర్ కి సంబంధించిన ప్రతి పనిని వర్క్ షాప్ లో సేఫ్టీగా చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

# కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి "బంగారు" అడుగు



**వేలంలో కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ దక్కించుకున్న సింగరేణి**

**సింగరేణి చరిత్రలో తొలిసారిగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం**

**భవిష్యత్ లో మైనింగ్ చేసే సమయంలో 37.75 శాతం రాయల్టీ పొందనున్న సంస్థ**

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి**

**ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి అభినందనలు**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం కార్యరూపం దాల్చింది. కర్ణాటకలోని దేవ దుర్గ్ లోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్లైన్ వేలంలో 37.75 శాతం రాయల్టీ ని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్–1 బిడ్డర్గా నిలిచినట్లు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం తెలిపారు. తద్వారా కీలక ఖనిజాన్వేషణలో సింగరేణి శుభారంభం చేసినట్లు అయిందన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణను పూర్తి చేస్తామన్నారు.

**త్వరలోనే కర్ణాటకలో సింగరేణి అన్వేషణ....**

కర్ణాటక దేవదుర్గ్‌లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ఈ ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలంలో వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం సుమారు రూ 90 కోట్ల వ్యయం అవుతుండగా.. అందులో రూ.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ గా చెల్లిస్తుంది.

**రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అభినందనలు**

బొగ్గు మైనింగ్ లో 136 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ తొలిసారిగా బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్సును వేలం ద్వారా దక్కించుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తమ హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థ తనకున్న అపారమైన అన్వేషణ అనుభవం, బొగ్గు తవ్వకం అనుభవంతో కీలక ఖనిజాల అన్వేషణలోనూ దేశంలో ఒక అగ్రగామి సంస్థగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణి అంతర్జాతీయ సంస్థగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్‌కు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు.

**మూడు గనుల వేలంలో పాల్గొన్న సింగరేణి...**

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 13వ తేదీన మొత్తం 13 కీలక ఖనిజాల అన్వేషణ లైసెన్స్‌ల కోసం వేలం ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో సింగరేణి సంస్థ పాలుపంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో అన్వేషణకు అనువైన బ్లాక్లపై సింగరేణి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి అధ్యయనం చేయడం జరిగింది. అనంతరం మధ్య ప్రదేశ్ లోని పదార్‌లోని ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్ బ్లాక్, ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రగిరి వద్ద ఉన్న ఒంటిల్లులోని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ బ్లాక్, కర్ణాటకలోని బంగారం, రాగి బ్లాక్లు తమకు అనువైనవని గుర్తించడం జరిగింది. వీటి కోసం ఈ నెల 13, 14, 19 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వేలం నిర్వహించింది. ఇందులో ఈ నెల 19వ తేదీన జరిగిన వేలంలో కర్ణాటకలోని దేవదుర్గ్లోని బంగారం, రాగి బ్లాక్ల అన్వేషణ లైసెన్స్‌ను సింగరేణి దక్కించుకోవడం విశేషం.

# ఈనెల 22 ఛలో ప్రజా భవన్‌కు వేలాదిగా కదిలి రావాలి







## జేఏసీ నాయకుల పిలుపు

### సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని చేస్తున్న జేఏసీ నాయకులు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సీఐటీయూ కార్యాలయంలో సమావేశం అయ్యారు. జేఏసీ నాయకులు కే బ్రహ్మాచారి మల్లెల రామనాథం కరుణాకర్ గోపాల్ రావు భూక్య రమేష్ రవి మాట్లాడారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా, కార్పోరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం రూ 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కే బ్రహ్మాచారి , కరుణాకర్, మల్లెల రామనాథం, భూక్యా రమేష్, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల పెండింగ్‌పారితోషికం విడుదల చేయాలి

**సమ్మె సందర్భంగా ప్రభుత్వం పెంచిన పారితోషికాన్ని అమలుచేయాలి**

**సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు**

**సిఐటియు ఆధ్వర్యంలో నిరసన**





**కొత్తగూడెం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-** ఆశ వర్కర్ల జులై నెల ఇన్సెంటివ్ విడుదల చేయాలని సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జులై నెల పెండింగ్ ఇన్సెంటివ్ విడుదల చేయాలని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో గల పిపి యూనిట్ ముందు ఆశ వర్కర్లు యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు అనంతరం మెడికల్ ఆఫీసర్ రిషిత కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నేటికి జూలై నెల పారితోషికాలు రాలేదనీ,పారితోషికాలు రాకపోవడంతో ఆశా వర్కర్లు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆశా వర్కర్ల పారితోషికాలను ప్రతి నెల ముగింపు 30వ తేదీలోపు చెల్లించేవారనీ,కానీ ఇప్పుడు ఆశా వర్కర్లకు పారితోషికాలు గతంలో చెల్లించినట్లు సకాలంలో రావడం లేదనీ ఆరోపించారు. దీంతో ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలని,ఆగస్టు నెల పారితోషికాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం రూ 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మె సందర్భంగా ప్రభుత్వం పెంచిన పదిహేను వందల ఇన్సెంటివ్ కలిపి జూలై నెల పారితోషికం వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ టౌన్ అధ్యక్షురాలు గంగ, లత, దేవి, సుశీల, లలిత, ప్రశాంతి, భాగ్య, శిరీష, నాగమణి, ప్రమీల, శారద, సుజాత, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# చెరువుని తలపించే విధంగా విద్యానగర్ ప్రధాన రహదారి





**అక్రమ కట్టడాల వలన నడిరోడ్డుపై వర్షపు నీరు నిల్వ**

**ప్రయాణికుల భద్రతను గాలికి వదిలేసిన అధికారులు**

**డ్రైనేజీ ఆక్రమించి భవనాలు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు**

**విద్యానగర్ ప్రధాన రహదారిని సందర్శించిన సిపిఎం బృందం**

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** చెరువుని తలపించే విధంగా విద్యానగర్ ప్రధాన రహదారి ఉందని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు అన్నారు. ఎడతెరిపిలేని వర్షాలకు చెరుని తలపించే విధంగా మారిన విద్యానగర్ ప్రధాన రహదారిని సిపిఎం బృందం సందర్శించింది ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ చింతలచెరువు నుండి వస్తున్న వరద అలాగే వర్షపు నీరు గోధుమ వాగులో కలవకుండా డ్రైనేజీలు ఆక్రమించి బిల్డింగులు నిర్మించడం వలన నడిరోడ్డు మీద నీళ్లు ఆగుతున్నాయని ఆయన అన్నారు. దీనివలన ప్రయాణికులు చుట్టుపక్కల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పంచాయతీ అధికారులు పరిశీలన చేయకుండా ఇస్తా రాజ్యాంగ అనుమతులు ఇవ్వడం వలన డ్రైనేజీలు కూడా ఆక్రమించి బిల్డింగులు నిర్మించారని దీనివలన గోధుమ వాగులో కలవాల్సిన నీరు నడి రోడ్డుపై నిల్వ ఉంటుందని ఆయన తెలియజేశారు. తక్షణమే పంచాయతీ అధికారి స్పందించి డ్రైనేజీలపై నిర్మించిన బిల్డింగ్లను తొలగించాలని డ్రైనేజీలు నిర్మించి రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు మంద నాగకృష్ణ, నాయకులు కే హెచ్ ప్రసాద్, గడల నరసింహారావు, కొత్తపల్లి రమేష్ బాబు, కోట బాలకృష్ణ, సతీష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలు స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని భావన స్టూడియోలో మంగళవారం జరిగాయి. ఈ సంధర్భంగా అసోసియేషన్ సీనియర్ సభ్యులు సుభాని, రాంబ్రహ్మం డాగ్యురే చిత్రపటానికి పూల మల వేసి తోటి ఫోటో గ్రాఫర్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యక్షులు పాలాది అప్పారావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీకి ప్రత్యేక దినోత్సవం జరపడం వెనుక చారిత్రక నేపథ్యం ఉందన్నారు. 1839లో ఫ్రెంచ్ శాస్త్రవేత్తలు లూయిస్ డాగ్యురే, జోసెఫ్ నైస్ఫర్ నీప్స్ కలిసి డాగురే టైప్ అనే ఫోటో తీసే ప్రక్రియను అభివృద్ధి చేశారు. దీనిని ఫ్రెంచ్ ప్రభుత్వం 1839, ఆగస్టు 19న ప్రపంచానికి ఉచితంగా అందించిన సందర్భాన్ని పురస్కరించుకుని అదే తేదీని ప్రపంచ ఫోటోగ్రఫీ దినంగా జరుపుకుంటున్నామన్నారు. ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాదు, ప్రపంచాన్ని కొత్త కోణంలో చూడటానికి, సంస్కృతిని, ప్రకృతిని, మానవ భావోద్వేగాలను పట్టుకుని వాటిని భవిష్యత్తు తరాల కోసం నిలుపుకునే ఓ అద్భుత మాధ్యమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రాధాన కారదర్శి నరేష్, కోశాధికారి రఫీ, రామకృష్ణ, కార్తీక్,సురేష్, విద్యాసాగర్, ప్రతాప్, రాజారావు,అజయ్, బాబీ, దుర్గాప్రసాద్, ప్రసాద్, వేణు, సుందర్, రియాజ్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్,సుధాకర్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా, పంటలకు కావలిసిన ఫర్టిలైజర్స్ ను తక్షణమే అందించాలి

## తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ యాజమాన్యం వారు రైతుల పట్ల బానిసత్వవివక్షత వైఖరి ఆవలభించడం, రైతులుఆర్థికముగా నష్ట పోవటానికి బాధ్యత వహించాలని తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. రైతులకు కావలిసిన యూరియా, పంటలకు కావలిసిన ఫర్టిలైజర్స్ ను తక్షణమే రైతులకు అందించాలని కోరారు. కోపరేటివ్ సొసైటీ పాలకవర్గం ప్రజలు పడుతున్న ఇబ్బంది ముందుగా గృహించక పోవడం వలనే ఇంత పెద్ద యూరియా కొరత రైతులకు శాపం గా మారిందన్నారు. ప్రైవేట్ దుకాణలు ద్వారా కోనుగోలు చేయటం వలన రైతులు అధిక రేటు పెట్టవలిసి వస్తుందని, కనుక ఆర్థిక భారం పెట్టుబడులతో వారు మానసికముగా అధిక పంట దిగుబండి రాకుండా ఉండే ప్రమాదము రైతులను వెంటాడుతుందన్నారు. కనుక పాల్వంచ కోపరేటివ్ సొసైటీ. యాజమాన్యం, ప్రజలు ఎన్నుకున్న కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మరియు డైరెక్టర్లు. రైతులు పడుతున్న సమస్యల మీద రైతులతో సమీక్షలు జరిపి నివేదికలు తయారుచేసి. ప్రభుత్వ ప్రజా ప్రతినిధులకు స్థానిక ఎమ్మెల్యే కి జిల్లా మంత్రులకు. పంటలకు కావలసినటువంటి మందులను నిత్యం నిరాటంకముగా సరఫరా చేయుటకు చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నాం. తెలుగుదేశం పార్టీ రైతుల పక్షాన సమస్య పరిష్కరించే వరకు పాలవంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఎదుట రైతులు. రైతు సంఘాలు. అఖిల పక్ష పార్టీలను కలుపుకొని ఆందోళన చేయటానికి సిద్ధం గా ఉన్నామని పత్రికా మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని టీడీపీ పార్టీ పట్టణ కమిటీ పేర్కొంది.

# వర్షానికి కూలిపోయిన పూరి గుడిసె

## నిరాశ్రయులైన గిరిజన కుటుంబం



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి జూలూరుపాడు మండలంలోని బొజ్జ తండా గ్రామపంచాయతీ పరిధిలోని వెనక తండా గ్రామానికి చెందిన ధరావత్ జగ్గు అనే వ్యక్తి కుటుంబం నివసిస్తున్న పూరి గుడిసె కూలిపోయింది. పూరి గుడిసె కూలిపోయిన సమయంలో ఇంట్లో ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి తాము నివసిస్తున్న గుడిసె కుప్పకూలిపోయిందని బాధిత కుటుంబం వాపోయింది. తమను ప్రభుత్వం ఆదుకోవాలని జగ్గు కుటుంబం కోరింది. కూలిపోయిన గుడిసె శిధిలాలను తొలగించేందుకు గ్రామస్తులు సహకరించారు.